సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 215

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

గురువారం | 19 ఫిబ్రవరి | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# వస్తున్నాడు...జనం కోసం

## గ్రేటర్ ఎన్నికల బరిలో పీసరి మహేందర్ రెడ్డి

## 295వ డివిజన్ కు కొత్త దశ దిశ ఇవ్వడమే లక్ష్యం

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందడి ముగిసింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇంచుమించు క్లీన్ స్వీప్ చేసింది.80 శాతానికి పైగా స్థానాలను సొంతం చేసుకుని విపక్షాలకు షాకిచ్చింది. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగనుంది. గ్రేటర్ లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాలను మూటకట్టుకుంది. ఈ సారి గ్రేటర్ లోనూ క్లీన్ స్వీప్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పట్టుదలగా ఉన్నారు. ప్రజాసమస్యలపై అవగాహన ఉండి..ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసే చురుకైన నేతలను ఎన్నికల బరిలో దింపాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే మల్లం పేట బౌరంపేట లతో కూడిన 295 వ డివిజన్ నుండి కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిగా పీసరి మహేందర్ రెడ్డి పోటీ చేస్తారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత విధేయుడు..క్రమశిక్షణ కలిగిన యువ నాయకుడు అయిన పీసరి మహేందర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆశీస్సులతో పోటీ చేయడం ఖాయమంటున్నారు.





### ప్రజలకు ఏం కావాలో తెలుసు
### ఏమేమి సమస్యలు ఉన్నాయో క్లారిటీ ఉంది

రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి ప్రగతి పథంలో పరుగులు తీయిస్తున్నట్లే తనకు అవకాశం వస్తే తాను ప్రాతినిథ్యం వహించే డివిజన్ లో అభివృద్ధి..సంక్షేమాలను సమాన వేగంతో పరుగులు పెట్టిస్తానంటున్నారు పీసరి మహేందర్ రెడ్డి. గ్రేటర్ పరిధిలో ఏటా జనాభా పెరుగుతోంది. దానికి అనుగుణంగానే గ్రేటర్ పరిధిలోని ప్రతీ డివిజన్ లో ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. ఆకాంక్షలు పెరుగుతున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు మరింత ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకునే 295వ డివిజన్ లో ప్రజలక ఏమేమి కావాలో..ఏమేమి సమస్యలు పేరుకుపోయి ఉన్నాయో తన వద్ద పక్కా సమాచారం ఉందంటున్నారు మహేందర్ రెడ్డి. చాలా కాలంగా ఆయన ఈ ప్రాంతంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూనే ఉన్నారు. ఏ పదవీ లేకపోయినా తనదైన శైలిలో సామాజిక సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సేవా గుణానికి అధికారం తోడైతే మరింత ఎక్కువ ప్రగతిని సాధించవచ్చునని ప్రజలకు ఎక్కువ మేలు చేసేందుకు వీలుంటుందని మహేందర్ రెడ్డి భావిస్తున్నారు. గ్రేటర్ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకుని సందేశ్ మీడియా పీసరి మహేందర్ రెడ్డిని ప్రత్యేకంగా ఇంటర్వ్యూచేసినపుడు ఆయన చాలా విషయాలపై చాలా క్లారిటీగా సమాధానాలు చెప్పారు.

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కాలం నుంచి ఇప్పటి వరకు పాలించిన ముఖ్యమంత్రులందరూ ఒక ఎత్తయితే రేవంత్ రెడ్డి ఒక్కరిదీ ఒకెత్తు అంటున్నారు మహేందర్ రెడ్డి. ఏదైనా ఒక పని చేయాలని సంకల్పిస్తే హరిహరాదులు అడ్డొచ్చినా రేవంత్ రెడ్డి తన దీక్షను ఆపరని ఆయన స్ఫూర్తితోనే తాను తన పరిధిలో ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉంటున్నానని చెప్పుకొచ్చారు పీసరి మహేందర్ రెడ్డి. డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ తీసుకున్నా..తాగునీటి పైప్ లైన్ల పరిస్థితి గమనించినా పెరిగిన జనాభాకు అనుగుణంగా చేయాల్సింది చాలా ఉందని మహేందర్ రెడ్డి అంటున్నారు. వాటిని ఎలా దారికి తీసుకురావాలో..ప్రజలకు మేలైన సదుపాయాలు ఎలా కల్పించాలో తన వద్ద పక్కా ప్రణాళికలు ఉన్నాయంటున్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో తనకు గ్రేటర్ లో పోటీ చేసే అవకాశం వస్తే కచ్చితంగా గ్రేటర్ పరిధిలోనే భారీ మెజారిటీతో



విజయం సాధించగలనన్న ధీమా తనకు ఉందంటున్నారు మహేందర్ రెడ్డి. అదే విధంగా 2023లో పార్టీని తెలంగాణాలో అధికారంలోకి తీసుకురావడంతో యోధుల్లా పనిచేసిన రేవంత్ రెడ్డి -మహేష్ కుమార్ గౌడ్ ల అడుగు జాడల్లోనే వారి ఆశీస్సులతోనే ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తానని ఆయన భరోసా ఇస్తున్నారు.

## మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం





# రేవంత్ పాలనలోనే తెలంగాణా మెరుస్తోంది

## ఫోర్త్ సిటీతో రాష్ట్ర ముఖచిత్రాన్నే మారుస్తున్నారు రేవంతన్న



కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కబుర్లతో కాలక్షేపం చేసే పార్టీ కాదన్నారు మహేందర్ రెడ్డి. గత ఎన్నికల్లో ఏ హామీలయితే ఇచ్చామో వాటిని రేవంత్ రెడ్డి అమలు చేసి చూపించారని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ గ్యారంటీలు అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని కొనియాడారు మహేందర్ రెడ్డి. ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటే రాష్ట్రంలో ఏ ప్రాంతం అయినా అభివృద్ధిలో పరుగులు పెట్టాల్సిందేనని మహేందర్ రెడ్డి అంటున్నారు. క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా తాను కూడా ఇందిరా గాంధీ నుంచి రాహుల్ గాంధీ వరకు త్యాగాలకు వెరవని ఆ కుటుంబ స్ఫూర్తితోనే ప్రజాసేవలో కొనసాగుతున్నానని అన్నారు మహేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీకి ఉన్నది పేద ప్రజలను ఆదుకునే బలమైన సిద్ధాంతమే అని





ఆయన గుర్తు చేశారు. బిజెపి మాదిరిగా కార్పొరేట్ పెద్దలకు రెడ్ కార్పెట్ పరిచి పేదలను వీధిన పడేసే విధానాలు తమ వద్ద ఉండనే ఉండవని మహేందర్ రెడ్డి వివరించారు. గ్రేటర్ పరిధిలోనూ బిజెపి. బి.ఆర్.ఎస్. పార్టీలకు షాకులు తప్పవని ఈ సారి గ్రేటర్ పై ఎగరబోయేది కాంగ్రెస్ జెండానే అన్నారు మహేందర్ రెడ్డి.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405